

చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమ ల వద్ద రోడ్డు మరమ్మతుల పై కలెక్టర్ దృష్టి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 24 బుధవారం సంపుటి : 28 సంచిక : 176

## కడుపుకు అన్నం తినే వాళ్లు ఎవరూ

# అన్నా క్యాంటిన్ల ను విభర్శించరు

- నోరుజారితే చట్టపరమైన చర్యలు తప్పవు
- యర్రగొండపాలెం టి డి పి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ వ్యాఖ్యలపై ధ్వజమెత్తారు. అన్నా క్యాంటీన్ లో అన్నం తినే పేదల కు బిచ్చ గాళ్ళతో పోల్చడం తాటిపర్తి చంద్రశేఖర్ కు సిగ్గుచేటు అనిపించలేదా అని ప్రశ్నించారు. అన్నం తినే ఎవరూ అన్నా క్యాంటీన్ గురించి హేళనగా మాట్లాడరని 2లో

## ఢిల్లీ బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే కుందూరు



అగ్ని న్యూస్, గిద్దలూరు: ఏపీలో జరుగుతున్న అరాచక పాలనని దేశం మొత్తానికీ తెలియజేసేలా, దాడులు, దౌర్జన్యాలకు నిరసనగా మాజీ సీఎం, వైసీపీ అధినేత వైయస్ జగన్ అధ్యక్షతన ఢిల్లీలో బుధవారం వైయస్ ఆర్‌సీపీ ధర్నా చేయనుంది. ఈ ధర్నాలో పాల్గొనేందుకు మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు వైసీపీ ఇంచార్జి కుందూరు నాగార్జున రెడ్డి మంగళవారం గన్నవరం ఎయిర్ పోర్ట్ కి చేరుకున్నారు.

## ఆధార్ నమోదు కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా మంగళవారం మండలంలోని కొలబీమునిపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన 2లో

## దొనకొండ విమానాశ్రయ ప్రదేశాన్ని పరిశీలించిన కలెక్టర్



అగ్ని న్యూస్, దొనకొండ: దొనకొండ లోని విమానాశ్రయం పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించడం తో జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా,మంగళవారం దొనకొండ లోని విమానాశ్రయ ప్రదేశాన్ని పరిశీలించారు. విమానాశ్రయానికి ఎన్ని ఎకరాల భూమి అవసరం ఉంది, ఎంత భూమిని ప్రతిపాదించారు,అందులో ఏమైనా ఆక్ర మణలు ఉన్నాయా అని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికా రులను అడిగి తెలుసుకున్నారు. విమానాశ్రయానికి ప్రతిపాదించిన భూములకు 2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth

24 బుధవారం , జులై 2024

## చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమ ల వద్ద రోడ్డు మరమ్మతుల పై కలెక్టర్ దృష్టి

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్,ఒంగోలు: ఒంగోలు కర్నూలు రహదారి లోని చీమకుర్తి మండలం, మ ర్రిచెట్లపాలెం, బూదవాడ గ్రామాల వద్ద దెబ్బతిన్న రోడ్డును మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, రహదారులు , భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు మరమ్మతు పనుల ఎస్టిమేషన్స్ తదితర వివరాలను ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఒక కోటి 70 లక్షలతో రోడ్డు మరమ్మతు పనులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, లో లెవెల్ లో రోడ్డు వున్నందున సుమారు రెండు అడుగుల మేర లెవలింగ్ చేసి రోడ్డు మరమ్మతులు చేపట్టాల్సి వుందని ఎస్ఈ దేవానందం, జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లా ప్రధాన రహదారుల్లో ఒకటైన ఈ రోడ్డు మరమ్మతు పనులు త్వరితగతిన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్ అండ్ బి ఎస్ఈ దేవానందం, ఈఈ గోపి నాయక, డి ఈ అరుణ కుమారి తదితరులు ఉన్నారు.

## కడుపుకు అన్నం తినే వాళ్లు ఎవరూ అన్నా క్యాంటీన్ల ను విభర్శించరు

**మొదటి పేజీ తరువాయి**

మరి చంద్రశేఖర్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని పేద ప్రజలకు క్షమాపణలు కోరాలని హెచ్చరించారు.గతంలో కూడా నోరు ఉంది కదా అని మీడియా సమావేశాలలో ఎలా పడితే ఆలామాట్లాడుతున్నారని, మరోసారి ఇలా మాట్లాడితే ఖచ్చితంగా చట్టపరంగా చంద్రశేఖర్ పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పరబ్రహ్మ స్వరూమైన అన్నం పై మాట్లాడిన ఎవరు బాగుపడిన చరిత్ర లేదని తెలిపారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు. లేకపోతే భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెప్పే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

## దొనకొండ విమానాశ్రయ ప్రదేశాన్ని పరిశీలించిన కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి**

సంబంధించిన వివరాలను మ్యాపుల ద్వారా ఆర్డీఓ జాన్ ఇర్విన్, జిల్లా కలెక్టర్ కు వివరించారు. దొనకొండ విమానాశ్రయ పూర్తి సమాచారంను క్లుప్తంగా నివేదికను సిద్ధంచేసి అందజేయాలని జిల్లా కలెక్టర్, ఆర్డీవో ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి**

ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కేంద్రంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలు ఆధార్ కార్డులను నమోదు చేసుకోవడం పరిశీలించారు. ప్రజలకు అవగాహన కల్పించి ఆధార్ నమోదును వేగవంతం చేయాలని సిబ్బంది కి సూచించారు. కార్యక్రమంలో మార్కాపురం ఎంపీడీవో తోట చందన కూడా పాల్గొన్నారు.

పంతులు మెస్

ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## విస్తృత జ్వరసర్వే చేపట్టిన పట్టణ వైద్యాధికారి డాక్టర్. షరీఫ్



అగ్ని న్యూస్,గిద్దలూరు: ఇటివల కురిసిన వర్షాలకు జ్వరాలు విజృంభనను నివారించేందుకు స్థానిక అర్బన్ కాలనీలో ఎస్.టి.కాలనీలో దోమల నివారణ చర్యలను గిద్దలూరు పట్టణ వైద్యాధికారి స్వయంగా పర్యవేక్షించారు. ఇంటింటా తిరిగి వారి ఆరోగ్య పరిస్థితి తాగునీటి నాణ్యతను పరిశీలించారు. వర్షపు నీరు నిలవ ఉన్న చోట దోమల నివారణ మందులు, స్ప్రే వేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సకాలంలో సరైన నివారణ చర్యలు తీసుకోకపోతే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందుతాయని ప్రస్తుతం వర్షాకాలం దృష్ట్యా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షపు నీరును, ఇంట్లో నీటిని ఎక్కువగా నిలువ ఉండకుండా చేయాలని చేతులు ప్రతిరోజు పరిశుభ్రంగా కడుకోవాలని పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన వ్యాధులను నివారించవచ్చని జ్వరాల పట్ల అజాగ్రత్త వహించవద్దని డయేరియా నుంచి కూడా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని వర్షాకాలంలో చికున్‌గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువని ప్రజలు సురక్షితంగా ఉంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేసారు. పట్టణంలో ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చిన ముందుగా గిద్దలూరు పట్టణ వైద్య అధికారులు డా. షరీఫ్, డా. భార్గవ్ దృష్టికి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుధారాణి, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పండ్ల తోటలపై అవగాహన సదస్సు




అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రమైన ఎంపిడిఓ కార్యాలయం లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పండ్ల తోటలు మంజూరు అయిన రైతులకు పండ్ల తోటల పెంపకము పై అవగాహనా కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమము నందు హార్టీకల్చర్ ఆఫీసరు మాట్లాడుతూ పండ్ల తోటల పెంపకము ప్రారంభము నుండి చివర వరకు రైతులు తీసుకొనవలసిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. పండ్ల తోటల పెంపకములో అంతర్గత పంటల ఏర్పాటు మొదలైన అంశములపై రైతులకు సూచనలు చేసియున్నారు. ఈ కార్యక్రమములో ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకములో సన్న, చిన్నకారు రైతులకు పండ్ల తోటలు మంజూరు చేయడము జరిగినది. మంజూరైన రైతులు అందరికి కూడా మొక్క నాటిన దగ్గరి నుండి 3 సం. పాటు మెయింటనెన్స్ ఉపయోగించుకొని రైతులు పండ్లతోటలు అభివృద్ధి చేసుకోవలని తెలియజేసినారు. ఇంకా అర్హులైన రైతులు ఎవరైనా ఉన్నచో, గ్రామ స్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్ ను కాని లేక ఎంపిడిఓ ఆఫీస్ నందు ఉపాధి కార్యాలయంలో సంప్రదించ వలసినదిగా తెలిపినారు. ఈ కార్యక్రమములో ఎంపీడీఓ చంద్రశేఖర్ , కోర్సు డైరెక్టర్ రాజేష్ , ఏ.పి.ఓ చిన్న కొండయ్య, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ పెద్దయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు ప్రవేశపెట్టిన బడ్జెట్ హర్షణీయం



- బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు

అగ్ని న్యూస్, మార్కాపురం: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల నిధులను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టడం హర్షనీయమని మార్కాపురం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ నుండి విడిపోయిన తరువాత రాజధాని లేని ఆంధ్రప్రదేశ్ కు రాజధాని నిర్మాణం కోసం ఒకేసారి భారీ బడ్జెట్ ను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్ర ప్రజలు రుణపడి ఉంటారని పి వి కృష్ణారావు అన్నారు.కేంద్రం సముచిత ఆలోచనతో అన్ని రంగాలకు బడ్జెట్ ను అందించిందని అన్నారు. దేశవ్యాప్తంగా రైతాంగానికి, యువతకు, చిరు వ్యాపారులకు, వివిధ రంగాలలో పనిచేయు ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందని తెలిపారు. విభజన హామీలు రాజధాని అవసరాన్ని గుర్తించి ప్రత్యేక ఆర్థిక సాయం అందించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. విభిన్న ఏజెన్సీల సహకారంతో నిధులు సమకూర్చుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని పివి కృష్ణారావు తెలిపారు.

# కేంద్రం ఆంధ్రప్రదేశ్ కు వరాలు ప్రకటించడం హర్షణీయం..!

- బిజెపి రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జీవీ రెడ్డి..



అగ్ని న్యూస్, విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల నిధులను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం హర్షనీయమని బిజెపి రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జీవీ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ నుండి విడిపోయిన తరువాత రాజధాని లేని ఆంధ్రప్రదేశ్ కు రాజధాని నిర్మాణం కోసం ఒకేసారి భారీ బడ్జెట్ను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్ర ప్రజలు రుణపడి ఉంటారని బిజెపి రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జీవీ రెడ్డి అన్నారు. కేంద్రం సముచిత ఆలోచనతో అన్ని రంగాలకు బడ్జెట్ను అందించిందని అన్నారు. దేశవ్యాప్తంగా రైతాంగానికి, యువతకు, చిరు వ్యాపారులకు, వివిధ రంగాలలో పనిచేయు ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందని తెలిపారు. విభజన హామీలు రాజధాని అవసరాన్ని గుర్తించి ప్రత్యేక ఆర్థిక సాయం అందించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. విభిన్న ఏజెన్సీల సహకారంతో నిధులు సమకూర్చుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.అలానే ప్రకాశం జిల్లాలో కరువు పరిస్థితులను వివరించి వెనుకబడిన జిల్లాగా ప్రకటించడానికి కీలక పాత్ర పోషించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరికి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ అన్నకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, అలానే ముందు ముందు ప్రకాశం జిల్లాకు అన్ని విధాల నిధులు సమ కొచ్చి ప్రకాశం జిల్లాను ఆదుకుంటారని బీజెపియం రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ జీవీ రెడ్డి తెలిపారు.

# స్టార్టర్ల దొంగతనాలతో బెంబేలెత్తిపోతున్న రైతన్నలు



అగ్ని న్యూస్,కొమరోలు: మండలంలోని చింతలపల్లి, కూరాకువాని పల్లి గ్రామ పరిసర ప్రాంతాలలోని పొలాలలో మోటార్ స్టార్టర్లను గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక రైతులు వెల్లడించారు. ఇప్పటికే ఐదు మోటార్ స్టార్టర్లను దొంగలు దొంగిలించారని ఆర్థికంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్క స్టార్టరు 5వేలకు పైగా ఖరీదు చేస్తుందని చెప్పారు పోలీసులు దొంగతనాలు అరికట్టి రైతన్నలకు మేలు చేయాలని వేడుకుంటున్నారు.

# సీజనల్ వ్యాదులపై అవగాహన ర్యాలీ




అగ్ని న్యూస్,పొదిలి: సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక మున్సిపల్ కమీషనర్ చంద్రశేఖ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.అంతకుముందు కమీషనర్ వైద్య సిబ్బందితో పంచాయతీ కార్యదర్శులకు, ఎఎన్ఎమ్లకు, ఆశావర్కర్ల తో సమవేశం నిర్వహించారు. డెంగ్యూ, చికెన్ గున్యా, బొధకాలు ఇలాంటి వ్యాదులన్ని దోమలు, అపరిశుభ్రత వాతవారణం వల్ల వచ్చే అవకాశాలున్నాయని ప్రతి ఒక్కరు వారి నివాసప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని వారు కొరారు.జ్వరపిడితుల నమునాలు స్వీకరించి వారికి తక్షణమే వైద్య సహయం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకొవాలని ఆయన కొరారు.ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుండి బయలుదేరి పెద్ద బస్టాండ్ వరకు కొనసాగింది.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్ మారుతిరావు, సబ్ యూనిట్ ఆఫిసర్ కృష్ణా, పంచాయతీ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్ఎమ్ లు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పారిశుధ్య పనులను పర్యవేక్షించిన సబ్ కలెక్టర్



అగ్ని న్యూస్, మార్కాపురం:మంగళవారం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా కొత్తపల్లి పంచాయతీని సందర్శించి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఫాగింగ్ చేయాలని, బ్లీచింగ్ కూడా చేయాలని సూచించారు. డ్రెయిన్‌ను శుభ్రం చేయడాన్ని ఆయన పరిశీలించారు. పారిశుద్ధ్యానికి సంబంధించిన పలు రికార్డులను ఆయన పరిశీలించారు. కొత్తపల్లి పంచాయతీలో ఫీవర్ సర్వేపై ఆరా తీశారు. కార్యక్రమంలో యం పి డి ఓ మార్కాపురం చందన పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు ప్రారంభించిన ఎంపీపీ అమూల్య

**- కామూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం**



అగ్ని న్యూస్,కొమరోలు: మండలంలోని బాధినేనిపల్లి గ్రామంలో మొహరం పండుగను పురస్కరించుకొని రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను కొమరోలు ఎంపీపీ కామూరి అమూల్య మంగళవారం ప్రారంభించారు. బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎంపీపీ అమూల్యను గ్రామస్తులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. మొహరం పండుగను పురస్కరించుకొని మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదనానికి సహకరించిన కామూరి రమణారెడ్డికి మొహరం పండగ వేడుకలు నిర్వహణ కమిటీసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మొహరం పండగ వేడుకలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు.

## గణిత పునాది అభ్యసనం గణిత శాస్త్ర ప్రక్రియలో కీలక పాత్ర




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: గణిత పునాది అభ్యసనం గణిత శాస్త్ర ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తుందని యం ఈ ఓ పి ఆంజనేయులు తెలిపారు.శిక్షా సప్తాహ (విద్యా వారోత్సవాలు) లలో భాగంగా రెండవ రోజు మండలంలోని అన్ని పాఠశాలలో పునాది అభ్యసన కార్యక్రమాలు ,(ఎఫ్ ఎల్ ఏం ) ఏర్పాటు చేశారనీ యం ఈ ఓ ఆంజనేయులు తెలిపారు.సంఖ్యాశాస్త్రం నైపుణ్యాల అభివృద్ధి గణిత ప్రక్రియ లు - అంశాలపై కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందని తెలిపారు.వై పాలెం యంపిపిఎస్ ఎస్ టి పాఠశాలకు యం ఈ ఓ పి.ఆంజనేయులు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ విద్యార్ధులకు గణితమంటే తెలీని ఒక భయం వుంటుందనీ, ఉపాధ్యాయులు వారికి చక్కని ప్రణాళికలతో విద్యాబోధన జరుపుతూ భయాన్ని పోగొట్టాలని తెలిపారు. అందుబాటులో వుండే రాళ్లు , చింత పిక్కలు , గోళీలు , కర్ర పుల్లలు , అగ్గి పెట్టెలు , అబాకస్ , పూసల చట్రం మొదలైన వాటిని తక్కువ ఖర్చుతో గణిత పరికరాలుగా ఉపయోగించ వచ్చున్నారు.పాఠశాలలలో గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి గణితంలో ఆయన చేసిన సేవలు కొనియాడారు. పాఠశాలల్లో గణిత ఉపాధ్యాయులను సన్మానించారు.యం ఈ ఓ మల్లు నాయక్ మాట్లాడుతూ బాగా చక్కగా బోధించే గణిత ఉపాధ్యాయుల చుట్టు పిల్లలు ఉత్సాహంగా పాల్గొనటం శుభపరిణామమన్నారు.పాఠశాలలకు ఇవ్వబడిన గగీత కిట్ చక్కగా ఉపయోగపడు తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్ధుల ప్రదర్శనలు , గణిత ఆటలు , టి ఎల్ ఏం లు మేలా , చక్కగా ఆకట్టుకున్నాయి.జడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలలోగల భవితా సెంటర్ లో డా.అంకారావు ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ కాంప్ నిర్వహించి , ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులకు తగు సూచనలు , సలహాలు అందజేశారు.పాఠశాలలకు రాలేని వారికి ఇంటికి వెళ్లి ఫిజియోథెరపీ సేవలు అందిస్తామనీ ,మండలంలోని అన్ని పాఠశాలల వారు ఈ సేవలను ఉపయోగించు కోవాలనీ యం ఈ ఓ లు కోరారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎం గుల్షన్ బేగ్, ఉపాధ్యాయులు శంకర్ నాయక్, హెబ్సీ, హేమలత, సునీయం ,ఫిజియోథెరపీ అంకారావు దివ్యంగ పిల్లల టీచర్లు చెన్నకేశవలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరంపై దాడి బెల్లం ఊట ధ్వంసం




అగ్ని న్యూస్, గిద్దలూరు:ఒంగోలు జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ , మార్కాపురం అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు మండలంలోని కొంగలవీడు గ్రామ శివారులో గల అటవీ ప్రాంతంలో నాటు సారాయి తయారు చేయుచున్న బట్టి వద్ద ఒక వ్యక్తి దూరం నుంచి గమనించి నిలుపుదల చేయుటకు ప్రయత్నించగా అతను పారిపోవడం జరిగింది. సదురు పారిపోయిన వ్యక్తిని వ్యక్తిని కానిస్టేబుల్ నాసరి వెంకటేశ్వర్లు, గుర్తించి అంతట సదురు ప్రదేశాన్ని పరిశీలించగా మొత్తం ఎనిమిది ప్లాస్టిక్ డ్రమ్ములు, ఒక్కొక్క దానిలో 200 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను కనుగొని ధ్వంసం చేయడం జరిగిందని సి ఐ తెలిపారు.దీనితో పాటు 30 కేజీల బెల్లం 20 లీటర్ల నాటు సారాయిని కూడా కనుగొని సదరు బెల్లం, నాటు సారాయిని మధ్యవర్తుల రిపోర్ట్ ప్రకారం సీజ్ చేసి పారిపోయిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందనీ తెలిపారు. ఈ దాడుల్లో అధికారులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# బీసీ బాలుర వసతి గృహం లో వైద్య పరీక్షలు



అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని సంజీవ రావు పేట గ్రామంలో గల బీసీ బాలుర వసతి గృహంలో సంజీవ రావు పేట ప్రాథమిక వైద్యాధికారిని సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమయ వసతి గృహం లోని బాలుర ఆరోగ్య వివరాలను వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ సుమయ మాట్లాడుతూ వ్యాధుల నివారణ కొరకు ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పరిశుభ్రతను పాటించాలని చేతులను ప్రతిరోజు పరిశుభ్రంగా కడుకోవాలని ముఖ్యంగా దోమలపై అప్రమత్తంగా ఉండాలని దోమల వ్యాప్తి నివారణకు జాగ్రత్తలు పరిశుభ్రత ఏకైక మార్గమని కాబట్టి విద్యార్థులు పరిశుభ్రంగా ఉంటూ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థులు వ్యాధుల బారిన పడినప్పుడు వెంటనే స్థానిక ఏఎన్ఎంలు ,ఆశాలు సహకారంతో స్థానిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం హెచ్ ఇ ఓ బాదరయ్య, ఏఎన్ఎం లక్ష్మి ఆశాలు హాస్టల్ వార్డెన్ పాల్గొన్నారు.

# ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి



- ఎంపీడీవో రాజుకుమార్

అగ్నిన్యూస్, పెద్దారవీడు: మండలంలో 23 న కంభంపాడు లో నిర్వహించిన ఆధార్ క్యాంపును గ్రామస్తులు సద్వినియోగం చేసుకున్నారని అలాగే రేపు 24 న బోయిద గుంపుల, 25 పుచ్చకాయల పల్లె, 26 పెద్దారవీడు సచివాలయం,27 న స్థానికవరం సచివాలయంలో నిర్వహించే ఆధార్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రాజుకుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ లో దొర్లిన తప్పుల కారణంగా అర్హులెవరూ ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఏపీ ప్రభుత్వం ప్రతి గ్రామ, వార్డు సచివాలయంలో స్పెషల్ ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేస్తోందని తెలిపారు. జూలై 23 అంటే నిన్నటి నుంచి క్యాంపులు ప్రారంభం అయ్యాయని ఆగస్టు 24, 25, 26, 27 తేదీల్లో మొత్తం 5 రోజుల పాటు ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు మండలంలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాలకు ఎంపీడీవో రాజకుమార్ తెలియజేశారు.



# వేధింపులు తాళలేక ఆత్మహత్యా యత్నం



అగ్ని న్యూస్,పుల్లలచెరువు: వేధింపులు తాళలేక పుల్లలచెరువుకు చెందిన రాజ్ కువ ార్ అనే యువకుడు పురుగుమందు తాగి ఆత్మహత్యా యత్నం చేశాడు. ఉపాధిహామీ కార్యాలయానికి సంబందం లేని అలవల తిరుపతిరెడ్డి అనే వ్యక్తి తరచూ తనను వేధిస్తున్నాడని అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుతో మార్కాపురం ఏపీడీ కార్యాలయం సిబ్బంది సైతం వేధింపులకు గురిచేస్తున్నారని బాధితుడు వాపోయాడు కాగా రాజ్ కుమార్ ఉపాధిహామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్ గా పనిచేస్తు ప్రస్తుతం సస్పెన్షన్లో ఉన్నాడు. ప్రస్తుతం రాజ్ కుమార్ ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు.

# ఫిజియోథెరపీ వైద్యంతో దివ్యాంగుల్లో మార్పు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: స్థానిక భవిత కేంద్రం నందు మంగళవారం నిర్వహించిన ఫిజియోథెరపీ క్యాంపును ఎంఈఓ 1 పి ఆంజనేయులు ,ఎంఈఓ 2 మల్లు నాయక్ లు సందర్శించారు. ప్రతి వారం నిర్వహించే ఈ క్యాంపును మండలంలోని అన్ని పాఠశాలల దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ద్వారా వారికి అందించే సౌకర్యాల గురించి తెలియజేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ వైద్యులు అంకారావు వైద్య పరీక్షలు నిర్వహించారు. క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేయించుకోవడంవల్ల దివ్యాంగ విద్యార్థుల్లో మార్పు వస్తుందని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఐ ఆర్ టి చెన్నకేశవులు, సురేష్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు




అగ్ని న్యూస్,అమరావతి: వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం జిల్లాను చేర్చి నిధులు వచ్చేలా చూసినందుకు మంత్రులు గొట్టిపాటి రవి, డోలా బాల వీరాంజనేయస్వామి ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం

### పి.శివమల్లా రెడ్డి. ఆర్ ఎస్ ఎస్ ఖండ కార్యవాహ



అగ్ని న్యూస్, గిద్దలూరు: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఆర్ ఎస్ ఎస్ కార్యక్రమాలలో పాల్గొనవచ్చంటూ నిర్ణయం తీసుకోవడం పట్ల గిద్దలూరు ఖండ ఆరెస్సెస్ కార్యవాహ్ పంటా శివ మల్లారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏలుబడిలో సెక్యులరిజం ముసుగులో ఆర్ ఎస్ ఎస్ పై నిషేధం విధించడం, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఆర్ ఎస్ ఏస్ కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఉత్తర్వులు జారీ చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అని అభిప్రాయపడ్డారు. దేశంలోని వ్యక్తులకు దేశభక్తి, సమాజం పట్ల బాధ్యత, కర్తవ్యం, సేవా భావాన్ని నింపుతుంది ఎటువంటి లాభాపేక్ష లేకుండా మానసిక, శారీరక వికాసం కోసం కృషి చేస్తున్న సంస్థ ఆరెస్సెస్ అని ఆయన అన్నారు.



# గంజాయి సరఫరాపై ఉక్కు పాదం

## - ఎస్పీ దామోదర్



అగ్ని న్యూస్, ఒంగోలు: గంజాయి వంటి నిషేదిత మత్తు పదార్ధాలు రవాణా చేసినా , విక్రయించినా, సేవించినా ఉపేక్షించేది లేదు అని జిల్లా ఎస్పీ దామోదర్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు.మహిళలు విద్యార్థినులపై వేధింపులు, అసభ్యకర మాటలు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొట్టేలా అవాస్తవాలు, వదంతులు, దుష్ప్రచారాలు పోస్ట్ చేస్తే ఐటీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.జిల్లాలో ఎక్కడైనా చట్టవ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 112 లేదా 100 నెంబర్ కు పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 ద్వారా సమాచారం అందించాలి అని కోరారు.చట్టవ్యతిరేక, అసాంఘిక అనైతిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు అని అన్నారు.

# ఇదేమి రోడ్డు!!

- అపాయకరంగా మలుపు !
- నగర పంచాయతీకి చెందిన ఓ ప్రజా ప్రతినిధి ప్రాంతం



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని కొండపేట అండర్ రైల్వే బ్రిడ్జి నుంచి పాములపల్లి వెళ్లే దారి ఈ వార్డు గిద్దలూరు నగర పంచాయతీ కి చెందిన ఓ ప్రజా ప్రతినిధి ప్రాంతం . ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల మయంగా మారి అస్తవ్యస్తంగా మారింది. ఈ మార్గం వెంట ప్రయాణం చేసి చాలామందికి గాయాలు పాలన సంఘటన కూడా ఉన్నాయి.ఈ మార్గంలో నగర పంచాయతీ డంపింగ్ నిర్మాణం కూడా జరుగుతుంది . ఒక రూము మలుపు వద్ద కట్టడంతో ఈ మలుపు అతి ప్రమాదకరంగా మారింది. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఈ మలుపు సమస్యను పరిష్కరించి ఇక్కడ సిమెంట్ రోడ్డు నిర్మించాల్సిందిగా ప్రాంత ప్రజలు కోరుచున్నారు.

# ప్రత్యేక ఆధార్ క్యాంపు ను పరిశీలించిన డియల్డీఓ



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: మండలంలోని మురారి పల్లె గ్రామం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ క్యాంపు ను డియల్డీఓ సాయికుమార్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ జరుగుతున్న పనితీరును గమనించారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్ కార్డు ఇవ్వడం జరుగుతుంది అని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)